కల్మషంలేని
అతని ప్రేమ
ఆ దంపతుల్లో
సృష్టించిన అలజడి?

# కొంత ప్రేమిస్తావా?

ఆరె
పద్మజాచౌదరి
కథ

రోడ్లు మంచుతో కప్పబడి ధవళకాంతు లీనుతున్నాయి. మరుక్షణమే అటూ ఇటూ తిరిగే కార్ల తాకిడికి మకిలి పట్టిపోతున్నాయి. మంచు కురవడంవల్ల అమెరికాలో ప్రజలు అర్ధరాత్రి తిరుగుళ్లను వాయిదా వేశారు. అందువల్ల మరో ఐదు నిమిషాల్లో మునుపు కారు వెళ్లిన ట్రాక్‌మీద మళ్లీ మంచు కురిసి దూరానికి మల్లెపూల గుత్తుల్లా అనిపిస్తోంది.

రోడ్డుకి ఉత్తరాన వారగా నిలబడి వుందో చిన్న బిల్డింగ్, దాని చుట్టూ ఉన్న స్థలంలో అందంగా పెరిగిన లాన్ సైతం మంచు పలకలా మెరిసిపోతోంది.

ఆ చిన్ని బిల్డింగ్‌లో కూర్చుని చుట్టూ వున్న అద్దాలనుండి బయటి ప్రపంచాన్ని, మంచు తుఫాను కలిగిస్తున్న బీభత్సాన్ని తిలకిస్తున్న స్వాతి చిన్నగా నిట్టూర్చింది. రోడ్డుమీదనుండి ఎస్. టి. పబ్‌గా మలచుకున్న ఈ బిల్డింగ్‌లోకి వున్న బాట వెంట రెండు ఐస్‌గ్రోవెల్ చేయాలంటే నాలుగు గంటల టైం పడుతుంది. లేదా నలభై డాలర్ల డబ్బులైనా వదులుతాయి, ఆలస్యం చేసినా, బద్ధకించినా పొరపాటున ఎవడైనా కష్టమరు కాలుజారో, కారుజారో పడితే కోర్టుకీడ్చి ముక్కుపిండి మరీ నష్టపరిహారం వసూలు చేస్తాడు. అది వందల్లో వుండొచ్చు వేలల్లోవుండొచ్చు. ఖర్మ కాలితే వందల వేలల్లో వుండొచ్చు.

నలభై డాలర్లంటే చిన్నమొత్తమేమీ కాదు. స్వాతి ఆమె భర్త చంద్ర సంవత్సరంనుండి ఆ ఎస్. టి. పబ్‌ని లీజుకి తీసుకుని నడుపుకుంటున్నారు. ప్రొద్దున పది గంటలకు తెరిస్తే అర్ధరాత్రి రెండు గంటలవరకూ తెరిచే వుంటుంది. శుక్ర, శని, ఆదివారాలు మూడు గంటలగ్గానీ మూసే పనిలేదు. లాభాల మాట ఎలా వున్నా పని మాత్రం ఎడతెరిపి లేకుండా వుంటోంది. మూడో మనిషిని పెట్టుకోకుండా



ఇద్దరగా కలిసిమెలిసి చేసుకుపోతున్నారు. అప్పుడప్పుడు తప్పని సరి అయినప్పుడు ఆ పనిని గట్టెక్కించడానికి మాత్రం ఎవరినైనా హైర్ చేసుకుంటారు.

ఉదయకాలం చంద్ర బ్యాంకింగ్, షాపింగ్ పనులు చేసుకుంటాడు. ఆ సమయంలో రద్దీ తక్కువగా వుంటుంది కాబట్టి స్వాతి పబ్‌ని చూసుకుంటుంది. సరుకు సర్దుతుంది. కూలర్స్ క్లీన్ చేస్తుంది. బిల్డింగ్

మొత్తం ఊడ్చి మాప్ చేస్తుంది. గ్లాసులు మగ్గులు వగైరాలు కడిగి పెడుతుంది. చెత్త సంచులు బయట ఉన్న గార్బేజీ బండిలో వేస్తుంది. ఇన్ని చేసుకుంటూ కష్టమర్లను చిరునవ్వుతో పలకరిస్తుంది.

కష్టమర్లంటే దేవుళ్లు.

వాళ్లు విసుక్కున్నా అమ్మకందార్లు విసుక్కోకూడదు. ఆ సిద్ధాంతం మీదనే ఈ వ్యాపార ప్రపంచం నడుస్తోంది.

ఆ విషయాన్ని ఆమె ఈ దేశం వచ్చిన ఐదో రోజునే ఎవ్వరూ చెప్పకుండానే గ్రహించింది. ఆంధ్ర పౌరుషాన్ని వెనక్కి నెట్టింది. పిల్లలకు లాలిపోసి, గోరుముద్దలు తినిపించిన చేతులతో బీర్లు అమ్మి రూకలు సంచుల్లో పోసింది. వచ్చిన కొత్తలో కినుగ్గా, బాధగా అనిపించేది. అప్పుడామె ఒక స్టోర్సులో కేషియర్‌గా పనిచేసింది. లెక్కలేనన్ని సిగరెట్ల పేర్లు గుర్తుంచుకోవడానికి ఆమె సమయం ఎక్కువే తీసుకుంది. కష్టమర్లు ఆలస్యానికి విసుక్కుని వెళ్లిపోయేవాళ్లు. కొందరునవ్వుకునేవాళ్లు. కొందరు ఓపిగ్గా, సానుభూతిగా ప్రవర్తించేవాళ్లు.

వచ్చిన ఆడవాళ్లను గురించి భర్తతో చెబుతూ ఆడపిల్లలు సిగ్గులేకుండా సిగరెట్లు, బీర్లు తాగేదికాక ఇకిలింపులుగూడానా'' అంది.

''వాళ్లలా తాగకపోతే మనకీ ఉద్యోగాలు ఎలా వుండేవి?'' అన్నాడు చందు.

◆ ❖ ◆

అప్పటినుంచి స్వాతి జనాలు తాగుతున్నారనీ, స్మోక్‌చేస్తున్నారనీ చీదరించుకోవడం మానేసి ''ఎవరి అలవాట్లు వాళ్లవి. మనం ఎందుకు విమర్శించాలి?'' అన్న కొత్త ఫిలాసఫీని అడాప్టు చేసుకుంది. చంద్ర నవ్వినందుకు మాత్రం ఉడుక్కుంది.

చంద్ర మధ్యాహ్నానికి వచ్చి పబ్‌లో వుంటాడు. స్వాతి ఒక్కొక్కసారి ఇంటికి వెళ్లి రెస్టు తీసుకుంటుంది. భోజనం చేసి లేదా అవసరాన్నిబట్టి మూడ్‌ని బట్టి అక్కడే ఏదో ఒకటి తిని వుండిపోతుంది. పనులనుబట్టి టైమింగ్సు మార్చుకుంటూ వుంటారు. స్వాతికి ఇంట్లోగనుక పనిలేకపోతే సాధ్యమైనంత వరకూ పబ్‌లోనే కాలక్షేపం చేస్తుంది. పైగా రాత్రుళ్లు బిజీగా వుంటాయి.

భర్త వెళ్లమన్నా వెళ్లకుండా మొండికేస్తుంది. ఇంట్లో ఏముంది గనుక?

ఎడారిలాంటి ఒంటరితనం తప్ప.

అంధకారంలాంటి నిస్పృహ తప్ప.

ఎన్నేళ్లు పెంచింది పిల్లల్ని!

ఒక్కొక్కళ్లను ఎవరికి వారే తనే తల్లికి ప్రత్యేకం అనిపించేలా చూచింది ఇద్దర్నీ. వాళ్లను వదిలే ముందు వచ్చే రాత్రికూడా ఎప్పటిలా పెద్దది కుడిచేతిమీద, చిన్నది గుండెమీద తల పెట్టుకుని నిద్రపోయారు. అయితే రోజులా నిశ్చింతగా మాత్రం కాదు. తీరని చింత వారి గుండెలో గూడుకట్టుకోవడం వారికే తెలియదు. అది వారి వయసు.

'తల్లినో కఠిన శిలనో!' అని ఎన్నిమార్లో విలపించింది అలసిపోయేదాకా. ఆ అలుపే ఆమెకు విశ్రాంతినిస్తుంది.

పనిలో వున్నంతసేపూ, మనుష్యులతో మాట్లాడుతున్నంతసేపూ మనసు దిటవుగా వుంటుంది. ప్రతిక్షణం వారి చిన్నారి చిరునవ్వులు ఆమె మనసును గెలుకుతూ ఉన్నప్పటికీ.

◆ ❖ ◆

యాభై ఆరోసారి గోడగడియారం కేసి చూచింది స్వాతి. అయినా పెద్ద ముల్లు రెండు నిమిషాలకి మించి కదల్లేదు. అంటే సరిగ్గా పదకొండు గంటలయ్యింది.

''పదకొండు'' అనుకుంది గుండెమీద చెయ్యి వేసుకుని.

''అమ్మో'' అనిపించింది.

తొమ్మిదిన్నరకు రావాల్సిన భర్త ఇంకా రాలేదేం? ఒంటిగంటకు ఆమె వచ్చినప్పుడు గాఢనిద్రలో వున్నాడు చంద్ర. తొమ్మిది గంటలకు అలారం సెట్‌చేసి వచ్చింది. తొమ్మిదిన్నరనుండి ఇంటికి యాభైసార్లయినా కాల్‌చేసింది. నోరెస్పాన్స్. బహుశా బెల్ ఆఫ్ చేసి నిద్రపోతూ వుంటాడు.

నిద్రేనా అది? అనుమానం చిన్న మొలకై తర్వాత మహా వృక్షమై ఆమెను పిశాచంలా భయపెడుతోంది.

అన్ని గంటలు మనిషి నిద్రపోగలడా? స్వాతికి తెలుసు. బాగా అలసిపోయిన చంద్ర చాలాసేపు నిద్రపోతాడు. భార్య ఒంటరిగా పబ్‌లో పనిచేస్తోందన్న ఆలోచన అతని సబ్‌కాన్షియస్‌లో వుండి అతడ్ని వేళకు మించి నిద్రపోనీయదు.

మరి ఇంతసేపు ఏం చేస్తున్నాడు?

స్వాతి యు.ఎస్.ఏ రాకముందు చంద్ర ఒకసారి హాస్పిటల్ పాలయ్యాడు. ఆ విషయం ఆమె వచ్చాక అతడి స్నేహితులద్వారా తెలుసుకుని వ్యధచెందింది. ఆ బాధ ఆమె గుండెల్లో ఇప్పటికీ, ఎప్పటికీ పచ్చిగానే వుంటుంది.

మళ్లీ అతనికేమైనా అయిందా?

అప్పటిలా బీపీ పెరిగి ఏదైనా అయి ఒంటరిగా దిక్కులేని స్థితిలో పడిపోయి వున్నాడా?

అంతేనా ఇంకేమైనా జరిగిందా?

ఇంకా ఏమేమి జరుగవచ్చునో ఆమె ఊహకు అందివాక స్వాతి నిలువెల్లా కంపించిపోయింది.

తాళం వేసి ఆ కురిసే మంచులో ఇంటికి నడుచుకంటూ వెళ్లిపోదాం అనుకుంది. ఆమెకు ప్రత్యేకంగా కారు లేనందుకు తనమీద తనే జాలిపడింది.

ఎవరైనా వస్తారేమోనని ఆశగా చూచింది. ఐదు నిమిషాలు గడిచిపోయినా వాతావరణం భయంకరంగా వుండడంచేత ఎవ్వరూ రాలేదు.

ప్రతిరోజా ఈ వేళకు పోలీసు ఆఫీసర్లు ఒక విజిట్ ఇస్తారు. వాళ్లూ ఇంతవరకు పత్తాలేరు. ఈ ఐసు తుఫానువల్ల ఎక్కడైనా యాక్సిడెంట్లు జరిగితే అక్కడే వుండిపోయారేమో! అలాంటప్పుడు వాళ్లు రారు.

ఈ దేశంలో ఆపదలో వున్నవాళ్లను పోలీసులు తప్ప ఆదుకునే దిక్కులేదు. ఎవరు ఎలాంటివారో ఎవరికీ తెలియదు కాబట్టి ఎవరికి వారు ఎదుటి మనిషి విషయంలో నిర్లిప్తంగా వుంటారు.

## లింక్‌బిగ్



అమెరికాలో 'లింక్‌బిగ్' అనే పేరున్న ఫ్యాక్టరీలో ఎవరికి ఎంత పెద్ద సైజు వస్తువు కావాలంటే అంత పెద్దది దొరుకుతుందిట. 60 అంగుళాల పెన్నుని ఇత్తడితో చేశారు. ఈ పెన్ను కేవలం అలంకారప్రాయం కాదు. ఎంచక్కా దీనితో వ్రాసుకోవచ్చుకూడా! ఇలా రకరకాల వస్తువుల్ని పెద్ద సైజులో తయారుచ్తేన్నదీ సంస్థ వాడుకోవడానికి వీలుగా. 54 అంగుళాల టెన్నిస్ బ్యాట్, 11 అంగుళాల వ్యాసమున్న టెన్నిస్ బంతి, 30 అంగుళాల వ్యాసం ఉన్న ఫుట్‌బాల్ మొదలైనవి ఈ సంస్థ తయారుచేస్తోంది.

- అచ్యుతుని రాజ్యశ్రీ

స్వాతి వణుకుతున్న చేతులతో తొమ్మిది ఒకటి ఒకటికి కాల్ చేసింది. అది ఎమర్జన్సీ పోలీస్ నెంబరు. ఆమె చెప్పేది అంతా విన్నాక -

''అతను ముందెప్పుడైనా అనారోగ్యానికి గురయ్యాడా?'' అని అడిగాడు అవతల వ్యక్తి.

''ఎస్''.

''అతని వయసు''

స్వాతి చెప్పింది.

''మా ఆఫీసర్లు త్వరలోనే మీ ఇంటికి వెళతారు''

''థాంక్యూ''

ఐదు నిమిషాల్లో ఆమె రెండుసార్లు ఎమర్జన్సీకి కాల్ చేసింది.

''మా డిప్యూటీ మీ అపార్ట్‌మెంట్‌కి వెళ్లాడు. అక్కడేం జరుగుతుందో మాకింకా తెలియలేదు''

స్వాతిగుండె దడదడలాడింది. ఏం జరుగుతుంది అక్కడ?

తన భర్తను హాస్పిటల్‌కి తీసుకువెళుతూ వుండి వుంటారా? ప్రాణాలతోనే వున్నాడా?

అతనికేమైనా అయితే ఇండియా వెళ్లి ''నాన్నేరి?'' అన్న పిల్లలకు ఏం చెప్పుకోవాలి?

వాళ్ల ముఖం ఎలా చూడాలి?

చంద్ర పిల్లల్ని చూచి ఇరవై నెలలు గడచిపోయాయి. తన చిన్నారి పిల్లలకు బంగారు బొమ్మలకు తండ్రిని చూచుకునే అదృష్టమే లేదా? దురదృష్టదేవత ముద్దుబిడ్డల్లా వాళ్లు బ్రతకాలా?

స్వాతికి దుఃఖం తన్నుకు వచ్చింది. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో మూడోసారి ఎమర్జెన్సీకి కాల్ చేస్తే మళ్లీ అదే జవాబు. ఈసారి మరింత మర్యాదగా, మెత్తగా ''మాకేదైనా ఇన్‌ఫర్మేషన్ రాగానే మీకు తెలియజేస్తాం'' అన్నాడు.

అంటే ఇక ఆమె అక్కడకు ఫోన్ చేయడానికి వీల్లేదు. పోలీసులో, చంద్రానో వచ్చేదాకా అలా కుమిలిపోవాల్సిందే. స్వాతి నిస్సహాయంగా చూస్తూ వుండగా ఐరాయ్ వచ్చాడు. ఆరడుగుల నాలుగంగుళాల ఎత్తు, దృఢంగా ఉన్నప్పటికీ పొడగరి కావడంచేత స్లింగా అనిపిస్తాడు. అతడ్ని చూడగానే స్వాతి మతిపోయింది. అతడి ముఖంమీద చిరునవ్వును ఆమె ఇంతవరకు చూడలేదు. ఈ రాత్రి మరింత గంభీరంగా వున్నాడు.

''ఏరి ఆయన?'' అంది సూటిగా, కనీసం అతడ్ని విష్ చేయాలన్న జ్ఞానం అయినా లేకుండా

''వాలెస్ వెళ్లాడు'' అన్నాడు.

''ఏమైంది?''

''వాలెస్ తలుపు దగ్గర వెయిట్ చేస్తున్నాడు''

''వెయిట్ చేయడం ఏమిటి? మీ దగ్గర కీస్‌తో లోపలకు వెళ్లవచ్చుకదా! ఆలస్యం అయితే ఆయనకేమైనా జరిగితేనో?''

''అలా తలుపులు తెరిచి మేం ఇళ్లలోకి వెళ్లగూడదు'' అన్నాడు.

స్వాతి నిస్సహాయంగా చూచింది.

అతనికి తాళం చెవి ఇద్దాం అని పర్సు తెరిచింది. ఎంత వెతికినా కీ దొరకలేదు.

తాళం చెవి లేదు. బహుశా అది తాను రోజూ వాడుకునే నల్ల పర్సులో వుండి వుంటుంది. ఈ రోజు ఆమె వేరే పర్సు తెచ్చింది.

ఆమె మోము మాడిపోయింది.

దుఃఖం తన్నుకువచ్చింది.

''దేముడా! రక్షించు'' అనుకుంది మెల్లగా.

ఆమె భాష అర్థంగాకపోయినప్పటికీ, అతనికి ఆమె భావం స్పష్టమైంది. రెండడుగులు ఆమె దగ్గరగా వేసి ''మావాళ్లు అతడ్ని తీసుకువస్తారు'' అతడు క్షేమంగా వుంటాడు'' అన్నాడు ఓదార్పుగా.

మరో పది నిమిషాలు గడిచిపోయాయి. ఆమె ఎమర్జన్సీకి కాల్‌చేసి ముప్పావుగంట అయింది. డిప్యూటీ తన అపార్ట్‌మెంట్‌కి వెళ్లి అరగంట పైనే

గడిచింది.

హఠాత్తుగా ఎంట్రన్స్ డోర్‌లో నిండుగా నిలబడి వాలెస్ కనిపించాడు. సీరియస్‌గా ముఖం పెట్టుకుని ఆమెదిక్కు వస్తున్నాడు. ఆ సీరియస్‌నెస్‌కు ఆమె భాష్యం చెప్పుకుంటూనే అతడికేసి ప్రశ్నార్థకంగా చూచింది.

''ఏడి నా చంద్రుడు? ఏడి నా ప్రియబాంధవుడు?'' అని ఆమె చూపులు అతడ్ని నిలదీస్తుంటే వాలెస్ ఆమెకేసి వింతగా చూశాడు.

ఈలోగా చంద్ర ప్రత్యక్షం అయ్యాడు అతని వెనుక. అతడ్ని చూడగానే గంట పైనుండి అదుపుచేయబడిన ఆవేదన, ఆందోళన, భయం, బాధ బిరడా తీయగానే పొంగిపొరలే పాప్ సోడలా బిలబిలా పొంగిపోయాయి. పరిసరాలనూ, తనను తాను మరచి ఆమె రోదించింది.

భర్తను అమెరికా పంపేరోజున శిలలా నిలబడిన ఆమె -

తల్లిదండ్రుల్ని, రక్తబిందువుల్ని, స్నేహితుల్ని, శ్రేయోభిలాషుల్ని, దేశాన్ని, పేరు ప్రతిష్ఠలను చివరకు కన్నపిల్లలను ఇండియాలో వదిలేసి ఒంటరిగా ఖండాంతర పయనానికి బయలుదేరిన రోజున సైతం ఆమె తన ఎమోషన్స్‌ని తన చెప్పుచేతల్లోనే వుంచుకోగలిగింది.

ఆ స్వాతి ఇప్పుడు పసిపిల్లలా బావురుమంది. చకచకా ఎదురెళ్ళి రెండు చేతులూ చాచి చంద్రచుట్టూ వేసి అతని గుండెల్లో తలదాచుకుని పెద్ద పెట్టున రోదించసాగింది.


అంత పెద్దఎత్తు, ఇంత లావు వున్న ఆ ఇద్దరు అమెరికన్ పోలీసాఫీసర్లకూ మతిపోయింది.

అలనాడు ద్రౌపది నవ్వు మహాభారత యుద్ధానికి నాంది అయింది. ఈనాడు ఆమె ఏడుపు అమెరికా హృదయంలో ఆంధ్రా వలపుల్ని రేపుతుందని ఆమెకు అప్పుడు తెలియదు.

◆ ❖ ◆

ఆ తర్వాత ఐదురోజులు పోలీసుల కంట పడకుండా వుండడానికి స్వాతి వాళ్లు రోజూ వచ్చే టైంకన్నా ముందే వెళ్ళిపోయింది. రెండోరోజు చుట్టూ కలియజూసి ''చంద్... నీ భార్య ఏది?'' అన్నాడు వాలెస్.

''మీరు నవ్వుతారేమోనని సిగ్గుపడి త్వరగా వెళ్ళిపోతోంది''



వాలెన్ చిర్నవ్వు అతని మీసాల మాటున దాగిపోయింది. మూడోరోజుకూడా మళ్లీ అదే ప్రశ్న. ఈసారి చంద్ర చిన్నగానవ్వాడు. నాలుగోరోజు వాలెన్ వస్తూనే సరాసరి సరుకులు పెట్టుకునే గదిలోకి వెళ్లాడు. అతని పోలీసు దృష్టి చుట్టూ ఆమెకోసం గాలించింది. అతని హృదయాన్ని నిరాశ నీడలా క్రమ్మేయడాన్ని అతడు గమనించుకున్నాడు. కఠినమైన క్రమశిక్షణలో క్రమబద్ధమైన జీవిత విధానంతో, నిశిత దృష్టితో, నిర్దయ హృదయంతో అమెరికా దేశంలో ప్రబలిపోయి వున్న దౌర్జన్య హింసాకాండను అదుపు చేయడానికి దీక్షబూనిన పోలీసు అధికారి అతను. అతనికి అతనేమిటో, తానేం కోరుకుంటున్నాడో స్పష్టంగా తెలుసు.

మరోసారి చుట్టూ కలియజూచి వచ్చి ''చంద్రా నీ భార్య నిన్ను చెక్‌చేయడానికి వెనక దాక్కొని వుంది'' అన్నాడు పరిహాసంగా.

చంద్ర జవాబుగా మళ్లీ నవ్వాడు. వాలెన్ డైట్ కోక్ తీసుకుని వెళ్లిపోయాడు. నాలుగోరోజు చంద్ర స్వాతితో అన్నాడు. ''నువ్వు అనవసరంగా వాళ్లను చూడడానికి ఫీలవుతున్నావు. వాళ్లేం అనుకోలేదు. వాళ్లకు ఇలాంటి అనుభవాలు వుండవుగదా! బాగా వ్యైట్ అయిపోయారు''

''అదేం! వాళ్ల భార్యలు కంగారు పడరా?''

''పడతారు... రెండ్రోజులు ఇంటికి రాకపోతే...''

''మీది మరీ విడ్డూరం. ఏ దేశంలో అయినా భార్యాభర్తల ప్రేమ ఒకటే. దేశకాల పరిస్థితులు ఏమైనప్పటికీ''

''నీకో విషయం చెబితే కోపం తెచ్చుకోకుండా వుంటావా?''

''ఊ!''

''ఏ దేశంలోనైనా సరే భర్త రావడం కేవలం గంటన్నర అయినందుకు ఏ భార్యా ఎమర్జెన్సీకి రిపోర్టు ఇవ్వదు. పబ్లిగ్గా బోరున ఏడ్వదు. సో వాళ్లకు మతిపోయింది''

''ఛ. ఊరుకోండి. వాళ్ల వాళ్ల భార్యలతో చెప్పి నవ్వుకొని వుంటారేమోనని నా అనుమానం''

''తప్పకుండా చెప్పే వుంటారు. అయితే నవ్వుకోవడానిక్కాదు. అన్నట్లు వాలెన్‌కు భార్యలేదు. అతడు డైవోర్సీ''

''అదేం పాపం... మంచి అతనిలా వుంటాడుగదా!''

''మనకేం తెలుసు ఎవరి చరిత్ర ఏమిటో! అయితే నువ్వు వుండవా?''

''ఉహు! నేను వెళ్లిపోతాను'' స్వాతి అతడెంత చెప్పినా వినిపించుకోలేదు.

ఏదో రోజు వాలెన్ పదిన్నరకు డ్యూటీలోకి దిగడం సరాసరి ''ఎస్. టి. పబ్''కు వచ్చాడు. చంద్ర కస్టమర్లతో ఏదో మాట్లాడుతున్నాడు. స్వాతి కౌంటర్లో నిలబడి బయటకు చూస్తోంది.

అదిగో.. సరిగ్గా అప్పుడొచ్చాడు.

ఆమెకు సిగ్గు ముంచుకు వచ్చింది. ఎంత పిచ్చిదాన్ని అనుకుంటున్నాడో అనుకుంది. ఆమెకు కళ్లెత్తి అతనికేసి చూడను కష్టం అనిపించింది. గబగబా దిగివెళ్లి అక్కడ అంత దూరాన ఆమెకు వీపుపెట్టి నిలబడి వున్న భర్త వీపుమీద వాలిపోవాలనిపించింది.

ఆమె భావాల్ని సరిగ్గా చదివినట్లే వాలెన్ ఆమెకు ఇబ్బంది ఇవ్వలేదు. సరాసరి వాష్‌రూంలోకి వెళ్లిపోయాడు. ఆమెకు వింతగా అనిపించింది ఆమె పోకడ. ఆమెకొక స్పష్టమైన అభిప్రాయం కలిగింది. అతడు కేవలం తనను కేచ్ చేయడానికే ఆ సమయంలో వచ్చాడని. అతడు వెళ్లిపోయాక నవ్వుతూ భర్తతో అంది. చంద్రకూడా నవ్వాడు. అతడా విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు.

అయితే వాలెన్ వ్యవహారాన్ని చంద్ర ఎక్కువ రోజులు సీరియస్‌గా తీసుకోకుండా

వుండలేకపోయాడు. అతడు ఎప్పటిలానే పబ్‌కు వస్తున్నాడు. అతను వచ్చేసరికి స్వాతి లేకపోతే చుట్టూ కలియచూచి వెళ్లిపోతాడు. ఆమె ఇక రాదని తెలిసినప్పటికీ మరో ప్రయత్నం చేస్తాడు.

ఒకసారి చంద్ర స్వాతితో అన్నాడు ''వాలెన్ వచ్చాడు''

''విశేషం ఏముంది అందులో... అతడు రోజూ వస్తాడుగదా!''

చంద్రా ఏదో చెప్పబోయి విరమించుకున్నాడు. అదేమిటో స్వాతికి అర్థంకాలేదు. అమాయకంగా ''నన్ను అడిగాడా?'' అంది.

అమాయకత్వంతో కూడిన పసిపాప చందమైన ఆమె మోము చూడగానే అతనిలో కలిగిన భీతి, అలసట మాయం అయ్యాయి. హృదయం తేటమయింది. అనురాగం వెల్లివిరిసిన కళ్లతో ఆమెకేసి చూచి, మృధువుగా ఆమె నొక్కునొక్కుల క్రాపును సర్దాడు.

ఎంత అందమైన జుట్టు! ఏ క్షణంలో ఎలాంటి అవతారం అయినా ఎత్తగలిగిన సౌకర్యాలున్న అమెరికా దేశంలో సైతం అమెరికన్ వనితలు అందమైన ఆమె జుట్టుకేసి ఆరాధనగానో అసూయగానో చూస్తారు.

''అడగలేదు... అటూ ఇటూ చూశాడు'' అన్నాడు.

''చూడనీయండి. మనకేం నష్టం?'' అంది. మరింత అమాయకంగా.

చంద్ర మాట్లాడలేదు. తన అనుమానాలనూ, భయాలనూ ప్రకటించి ఆమెనూ కలతపెట్టదలచుకోలేదు.

ఆ తర్వాత రెండురోజులు కూడా స్వాతి వాలెన్ కంటపడలేదు. అతనిక్కనిపించకూడదన్న పంతంగానీ, అతని పట్ల విముఖతగానీ ఆమెలో లేకపోయినప్పటికీ చెప్పుకోదగిన పని లేక పోయినందువల్ల త్వరగా వెళ్లిపోతోంది. తర్వాత రెండు రోజులు వాలెన్ ఆఫ్. ఐదోరోజు గురువారం. రాత్రినుండే అమెరికా దేశంలో వీకెండ్ కోలాహలం మొదలవుతుంది. జనాలతో బార్లు నిండిపోవడం, తన్నుకోవడం, అరెస్టులు గురువారంతో మొదలై శుక్రవారం రాత్రి పరాకాష్టకు చేరి శనివారం జోరుతగ్గి, ఆదివారంనాటికి శుక్రవారం అందుకున్న జీతం డబ్బులు దాదాపు ఖాళీ అయి చప్పబడిపోతుంది.

నల్లపాంటులోకి మెడచుట్టూ ఫ్రిల్సు వున్న తెల్ల

## అనుభవం


''మీ దగ్గర వంటమనిషిగా చేరాలనుకుంటున్నానండీ''

''ఇంతకుముందు అనుభవం వుందా?''

''ఏం చేసేదానివి?''

''గేదెలను మేపేదాన్నండీ''

- సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)



టాప్‌ని టక్‌చేసుకుని స్నేక్ లుక్ ఇస్తున్న లెదర్ బెల్టు పెట్టుకుని నిరాభరణంగా నిరాడంబరంగా కౌంటర్లో మెరిసిపోతోంది స్వాతి. ముప్పై ఐదు దాటిన వయసు, గుండెల్లో గుబులు తెలియకుండా వుండే కళ్లు. అమెరికన్లు అభిమానాన్ని దాచుకోలేరు. చిన్న పెద్ద బేధం లేకుండా ఆమె స్వచ్ఛమైన నవ్వుల్ని నిర్మల హృదయంతో మెచ్చుకొని వెళ్లిపోతారు.

''వాళ్లందరూ కూడా నవ్వుతూనే వుంటారు. మృదువుగా మాట్లాడతారు. నన్నెందుకు పొగుడుతారు?'' అందొకసారి.

''వాళ్లవి కృత్రిమ నవ్వులు. నీకులా స్వచ్ఛంగా మనసులోనుండి పొంగుకురావు. అందుకు'' అన్నాడు చంద్ర.

ఈ విషయాన్ని కనిపెట్టిన మరో వ్యక్తి వాలెన్. ఆమె ఎప్పుడు నవ్వినా అతని మోము పూర్ణ బింబంలా వెలిగిపోతుంది. చిర్నవ్వు మీసాల మాటున దాగినా ఆమె నవ్వు కలిగించిన సంతోషాన్ని దాచుకోలేక అతని కళ్లు వెయ్యి దివిటీల కాంతితో మిలమిలా మెరిసిపోతాయి. మొదటిసారి ఈ విషయాన్ని గమనించిన ఆమె హృదయం ఒక లిప్తకాలంపాటు చేతనత్వాన్ని కోల్పోయింది. ''ఇది సంభవమా? ఒక పురుషుడు ఒక స్త్రీని చూసినందుకే - ఆమె నవ్వును గాంచినందుకే అంత సంతోషమా?''

ఆమె మూగదే అయింది.

తూరుపు మారుతాన్ని నేనై, పశ్చిమాద్రివరకూ వీచి నీకు మనోరంజకాన్నయినానా?

నా మనసు నీదికాదని నీకు మాత్రం తెలియదా?

కండలు తిరిగిన క్రిమినల్సుని, బండలుబారిన బడాచోరుల్ని సంకెళ్లువేసి, దృఢమైన తన చేతులతో యు.ఎస్. వీధుల్లో ఈడ్చుకెళ్లిన కఠినమైన కార్యసాధకుడు అతడు. తన చర్యలు, కదలికలు ఆమెను కలతపెడ్తున్నాయని గమనించగలడు. అయితే అతనికి తెలియనిదల్లా 'ఎలాంటి కలత?' అన్నదే. అతని టైమింగ్స్ మారడాన్ని మొదటగా కనిపెట్టిన వ్యక్తిచంద్ర. అర్ధరాత్రుళ్లు వచ్చేవాడు పూర్వం... ఇప్పుడు పదకొండు లోపే వచ్చేస్తున్నాడు. వచ్చేటప్పుడే తనకు అనుకూలంగా వుండే యాంగిల్‌నుండి ఆమెను చూస్తూ వస్తాడు. ఆ విషయం ఆమెకు, అతనికీ, యాంగిల్‌నుకనిపెట్టిన చంద్రకు తప్ప నాలుగో మనిషికి తెలియదు.

మరో పదిరోజుల్లోనే చంద్ర మరో విషయం కనిపెట్టాడు. వాలెన్ ఎటో మూలకు వెళ్లిరిలాక్స్ అవుతున్నట్లు కనిపించినప్పటికీ నిజానికి అతడు అక్కడ నిలబడి ఎదురుగా వున్న అద్దంలో స్వాతి ప్రతిబింబాన్ని చూస్తాడు. ఈ విషయాన్ని ఆ స్థానంలో తాను స్వయంగా నిలబడి చూశాక నిర్ధారించుకున్నాడు చంద్ర. అతని హృదయం భగ్గుమంది. ఇదే ఇండియాలో అయినా, అతడు పోలీసు ఆఫీసరు కాకపోయినా అతడ్ని ఖండఖండాలుగా కత్తిరించిపారేసేవాడు.

అతడ్ని రావద్దని చెప్పలేడు. అతడు రాకపోయినా, అతడు రాడని తెలిసినా ప్రజలకు, చంద్ర సజావుగా బిజినెస్ చేసుకోలేడు. అతడు గాకుండా అతని స్థానంలో మరో ఆఫీసరు వచ్చినా ఇంతకాలం ఆ టౌన్లో నెలకొని వున్న శాంతి భద్రతలు విచ్ఛిన్నమవుతాయి. వెయ్యిమందికొక పోలీసాఫీసరు చొప్పున వుండే ఆ ఏరియాలో ప్రతిరోజూ ఇద్దరూ, వీకెండ్స్‌లో ముగ్గురు చొప్పున పనిచేస్తారు. వాలెన్ తాను కఠినంగా వుండడమే కాకుండా తన పార్ట్నర్స్ కూడా అదే నియమాలను అనుసరించేలా చూసుకుంటాడు. ఆ ప్రయత్నంలో కొందరు కొలీగ్స్ అతనికి దూరం అయినా సరే లెక్కచేయడు. పాపం ఆడవాళ్లులే అని తప్పుచేసిన ఏ లేడీనీ కనికరించలేదు. చిన్నవాళ్లులే అని ఏ కుర్రకారుని కేవలం హెచ్చరించి వదిలెయ్యలేదు. ఇతడు

నాక్కావాల్సిన వాడు. నాకు పాతికేళ్ళనుండి తెలిసినవాడు'' అని ఏ నేరస్తుడ్నీ విడిచిపెట్టలేదు.

''వాళ్ళ స్థానం జైలు... వాళ్లను అక్కడకే పంపాలి చంద్రా'' అన్నాడు ఒకసారి. ఇబ్బంది పెడుతున్నా కష్టమరుమీద కంప్లయింట్ ఇచ్చిన తరువాత ''వద్దులే పాపం, విడిచిపెట్టు'' అన్న చంద్రతో.

అతడేక్షణం అయినా వస్తాడన్న భావంతో బారులోగానీ, పబ్‌లోగానీ, ఇంకా ఎక్కడైనాగానీ జనాలు ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తిస్తారు. చంద్రకు తెలుసు అతడు రాడు అని తెలిసిన రోజున ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్ని తాను ఎదుర్కోవాల్సి వున్నాడో. పోయిన సంవత్సరం అతని పబ్‌లో యాగీ చేసినందుకు జైలుకు వెళ్లిన ఇద్దరు నల్లవాళ్ల శిక్షపూర్తి అయి బయటకొచ్చి స్వేచ్ఛగా తిరుగుతున్నారు. తనకోసం అదను కాచుకుని ఉన్నారనీ తెలుసు. ఈ విషయం తెలిస్తే స్వాతి భయపడుతుందని తెలుసు.

''మేం నిన్ను గమనించుకునే వుంటాం చంద్. ఎనీహౌ జాగ్రత్తగా వుండు. ఏ అనుమానం వచ్చినా ఫోన్‌చెయ్యి'' అన్నాడు వాలెన్. అప్పుడప్పుడు చంద్ అనీ చంద్రా అని రకరకాలుగా పిలుస్తూ.

చంద్రా గమనించాడు - ఈ విషయాన్ని స్వాతి లేనప్పుడు చెప్పాడు వాలెన్. అంటే ఆమెను బాధపెట్టకూడదని. చంద్రాకు సంతోషం, కోపం రెండూ కలిగాయి. తనకష్టం కలిగితే తన భార్య భరించలేదన్న వాస్తవాన్ని అతడు విస్మరించనందుకు సంతోషం, ఆమెక్కష్టం కలగ్గూడదన్న ప్రేమ ఆమెపై అతనిక్కలిగినందుకు కోపం.

ఆ ఇద్దరు బ్లాక్సుకీ టౌన్‌లోనే కాకుండా మొత్తం కౌంటీలోనే గొప్ప పేరుంది. అనేక చిన్నా పెద్ద నేరాలతో వాళ్లు పూర్వం అనేక సార్లు జైలుకు వెళ్లి వచ్చారు. వాళ్లు వచ్చినాక సరిగ్గా వారం రోజులకు పబ్ ఎదురుగా వున్న గ్యాస్ స్టేషన్‌లో గన్ ఇన్సిడెంట్ జరిగింది. ఒకరాత్రి ఒక వ్యక్తి గన్ తీసుకుని డబ్బుకోసం ఒక కస్టమర్ని పేల్చబోయి, అది ఫెయిలయ్యేసరికి ఆ గన్‌తో అతని తలమీద మోది పారిపోయాడు. దాంతో ఆ ప్రాంతంలో నిఘా ఎక్కువయింది. పెట్రోలింగ్ ఆఫీసర్ల సంఖ్య పెరిగింది.

చంద్ర మొదటి రెండు రోజులూ స్వాతికి వేరే కారణాలు చెప్పి రానియ్యలేదు. మూడో రోజు శుక్రవారం కావడంతో తప్పలేదు. అక్కడికీ ఆమెను ''నువ్వు రాకు... నేనెవర్నైనా హైర్ చేసుకుంటాను''

# అభాండాలు



హిందీ నటి మాధురీదీక్షిత్ అన్నా, ఆమె అందచందాలు, సోయగాలన్నా తెలియని ప్రేక్షకులు వుండరు. ''నేను నా స్వయంకృషితో, నాలోని టాలెంట్‌తో పైకివచ్చాను. ఎవరి రికమండేషన్ లేదు. ఏ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ పొందలేదు. అలాంటి నన్ను పట్టుకుని, నేను అందంగా కన్ను కొడతానట, నా పయ్యెదను పైకి క్రిందకు అందంగా ఊపుతానట, ఓపెన్ జాకెట్లలో సెక్సీగా నటిస్తానవడం ఇలాంటి అభాండాలు రాస్తున్నారు. ఇది న్యాయమేనా?'' అంటోంది మాధురీ దీక్షిత్.

- సుబ్బారావు

అన్నాడు.

గన్ ఇన్సిడెంట్ విషయం తెలిస్తే ఆమె ఇక అతడ్ని ఒక్క నిమిషం కూడా వదలదు. అతడు ఇంటికి వెళ్లేవరకు కూడా వుంటాననంటుంది. అదీ అతని భయం.

''ఏం? అతనికోసం మనం మన బిజినెస్ మూసేసుకోవాలా? అతనొస్తాడని నేనెందుకు రాకూడదు? రోజూ ఎన్ని డాలర్లు జీతాలు ఇవ్వాలో నేను రాకపోతే లెక్కలు వేశారు. మనకి బిజినెస్‌లో వస్తోంది లాభాలుకాదు. కేవలం మన జీతాలు మాత్రమే. జస్ట్! సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్. దాన్ని త్యాగం చేయగలిగిన స్తోమత మనకు లేదు. అయినా మీకు నామీద నమ్మకం లేదా? అంతెత్తు, ఇంతలావు, తెల్ల తోలు వున్నందుకే అతనికోసం పడి పోతాననుకున్నారా?'' అంది ఆవేశంగా.

అతనికి ఆమె ఆవేశం ముచ్చట గొలిపింది. ఏ మూలనైనా ఆమెపట్ల ఏ కొంచెం అయినా భయంలాంటి భావం వుంటే అది సమూలంగా నిర్మూలించబడింది.

''అసలు విషయాన్ని అతడూ విస్మరించాడు. అతడ్ని అన్నింటికన్నా బాధిస్తున్న సమస్య వాలెన్. అతని ప్రస్తావన రాగానే ఇన్నాళ్లూ గుండెల్లో దాగిన గుబులు అతనికి తెలియకుండానే బహిర్గతమైంది. ఆ ఊహలు, ఆ ఆలోచనలు అతనికే విస్మయం కలిగించాయి. ''నేనింతగా భయపడుతున్నానా?'' అనుకున్నాడు.

''రెండేళ్లనాడు ఏం జరిగిందో తెలుసా? మన అపార్ట్‌మెంట్స్‌లోనే వుండేదో వైట్ లేడీ ఆమె బోయ్ ఫ్రెండ్‌తో. ఆమెమీద మోహం పెంచుకున్న పోలీసు ఆఫీసరు ఒకతను అతనికి వరుసగా మూడు సార్లు తాగి డ్రైవ్ చేస్తున్నాడని టిక్కెట్లిచ్చి డ్రైవింగ్ లైసెన్స్ కేన్సిల్ చేయించాడు. మీకు తెల్సుగా కారు లేకుండా ఈ దేశంలో ఎవ్వరూ ఎందుకూ పనికిరారు. అందుకని అతడు ఫ్లోరిడా వెళ్లిపోయాడు. ఆ స్టేట్‌లో లైసెన్సు తీసుకుని అక్కడే ఉద్యోగం చూసుకుందాం అని. అతడెళ్లిపోయాక ఈ ఆఫీసర్ ఈమెను వెంబడించాడు. లొంగనందుకు అవీ ఇవీ కారణాలు చూపించి అరెస్టు చేశాడు''

ఇంతలేసి కళ్లు చేసుకుని విన్న స్వాతి ''అమ్మో'' అంది భయంగా. ఆమె కనురెప్పలు రెపరెపలాడాయి.

''ఇక్కడ కూడా ఇలా చేస్తారా?'' అంది అమాయకంగా.

ఆమె అమాయకత్వం అతనికి మనోహరంగా అనిపించింది.

''ఎక్కడైనా పోలీస్ పోలీసే'' అన్నాడు.

''ఏ దేశంలోనైనా మగాడు మగాడే!'' ఆమె సవరించింది.

అతనిక్కొంచెం నొప్పి కలిగినా నోరుమూసుకున్నాడు. తన మేధస్సునూ, విద్యాజ్ఞానాన్ని మర్చిపోయి ఆమె ఇలా అమాయకంగా వున్నప్పుడే ఏ విషయం అయినా చెప్పడం సులభం - ఇది అతని అనుభవం. అందుచేత అవకాశాన్ని జారవిడుచుకోదలచుకోలేదు.

అమాయకమైన భార్య. ఇన్నేళ్లూ ఆ స్వచ్ఛత, అమాయకత అతనిపట్ల గొప్ప వరాలై అతని ఇష్టానుసారం జీవితం సాగేలా చేశాయి. ఇప్పుడవే అతనికి పిశాచాల్లా గోచరిస్తున్నాయి. ఉత్త వెర్రిబాగుల్ది! ఎవరింత ఆప్యాయత కనబరచినా కరిగిపోతుంది. వాళ్లతో జన్మజన్మల బంధం వున్నట్లు అల్లుకుపోతుంది. వాళ్లు కనబడితే ఆనందాన్ని దాచుకోలేదు. ముఖం అంతా విప్పార్చి నవ్వుతుంది.

ఆప్టాల్ మామూలు అభిమానానికే కదిలిపోయే పిచ్చిది గ్రనైట్ కొండలను సైతం తన ఆరాధనా దృక్కులతో కరిగించగలిగేలా మతిపోయి ఉన్న వాలెన్ అనురాగం ముందు చలించకుండా నిలబడగలదా? చంద్ర భయాలు చంద్రావి. ఒక్కొక్కసారి అతనికే

అనుమానం కలుగుతుంది. ఈ వాలెన్‌లా తానుకూడా స్వాతిని ప్రేమించగలడా?' అని. వెంటనే వీపు చరచుకుని, తనను తానే తిట్టుకుని ''ఈ అమెరికన్లు మూర్ఖులు. వాళ్లేం చేస్తున్నారో, వాళ్లకేం కావాలో వాళ్లకే తెలియదు. అతను మూర్ఖుడయ్యేసరికి నాకూ మతిపోయింది'' అని సర్దిచెప్పుకుంటాడు.

''అందరు మగవాళ్లూ అలా ఎందుకుంటారు? ఈ వాలెన్ చూడు నీకేసి అలా చూడడం ఎంత తప్పు?''


''నాకేసి అతనేం తప్పుగా చూడలేదు. అసలు నా దగ్గరకేసి కూడా రాడు. జంటిల్మన్!''

చంద్రాకి జుట్టు పీక్కోవాలనిపించినా తమాయించుకున్నాడు. ఎదుటివాడిమీద ఆమెకు సదభిప్రాయం కలగడం చాలా చికాకనిపించినా ఓపికపట్టి దారిమార్చాడు. ''అందరూ అంతే! ఈ దేశ నాగరికత అది! పైకి నవ్వుతూ మాట్లాడుతూనే డొక్కలో పొడుస్తారు. మనతో ఇలా బాగా వుంటున్నట్లే వుండి నన్నెప్పుడో అరెస్టు చేసుకుని వెళ్లిపోతాడు. పెద్దకేసులోనే ఇరికిస్తాడు. నువ్వు ఐదారువేల డాలర్లకు బాండు ఇచ్చి బెయిల్ మీద తీసుకురావాల్సి వస్తుంది. తర్వాత కోర్టు, లాయర్లు ఐదారువేల డాలర్ల ఖర్చు''

స్వాతి గుండెని ఎవరో మెలిత్రిప్పినట్లనిపించింది. పిల్లల్ని వదిలేసి వచ్చి దేశంగాని దేశంలో పడరాని పాట్లు పడుతూ ఎడారిలాంటి జీవన గమ్యాన్ని ఎంచుకుంది ఆ డాలర్లకోసమేకదా! అవికూడా పిల్లలకు దక్కకుండా పోవడానికా?

పిల్లలు గుర్తుకు రాగానే ఆమెకు దుఃఖం తన్నుకువచ్చింది. భర్త గుండెలో తల పెట్టుకుని బావురుమంది. వాలెన్ - అతని ఆరాధన చంద్ర. అతనికి తప్ప - ఏవీ గుర్తుకు రాలేదు. భగవంతుడు తనకు రెండు రెక్కలు ఇచ్చి వుంటే ఎంత బాగుండేదోనన్న ఊహ మొదటిసారి కలిగింది.

మూడో రోజున పబ్‌కు యధావిధిగా వెళ్లిన స్వాతికి వాలెన్ తనకేసి అలా ఎందుకు చూశాడో ముందు తెలియలేదు. క్రమంగా అతని చూపుల్లోని భావం ఆమెకు బోధపడింది. ఒక బాధ్యతతో కూడిన అతని భారమైన చూపుల వెనుక కథ ఆరోజు పేపరు చూస్తేగానీ ఆమెకు తెలియలేదు. ''నాకెందుకు చెప్పలేదు'' అని చంద్రాతో పోట్లాడి త్వరగా ఇంటికి



బయలుదేరింది. ఆరోజు చంద్రాతో వెళ్లాలంటే వీలుకాదు. అతనికి నాలుగవుతుంది. ఆమెకు వెళ్లక తప్పదు. ఆమెనలా రక్షణలేని అమెరికా వీధుల్లో ఒంటరిగా పంపడానికి అతనికి మనసొప్పలేదు. అయినా తప్పలేదు. ఇల్లు దగ్గరగా నాలుగైదు నిమిషాల నడకలో వుండేలా మారారు. మంచుకాలం గడిచిపోయినందువల్ల ఈ మధ్య స్వాతి తనకు అనుకూలమైన టైంకే వెళ్లగలుగుతోంది.

ఆమె నాలుగడుగులు వేసిరోడ్డు ఎక్కిందో లేదో ఆమెనుదాటుకుంటూ కౌంటీ షరీఫ్ ఎమర్జెన్సీ కారు రయ్యిన ఆమెను దాటుకుంటూ వెళ్లిపోయింది. ఆమెను చూస్తుండగానే ఆ కారు ఆమె నివశించే అపార్టుమెంటుల కాంప్లెక్స్‌ను చుట్టి మళ్లీ అదే వేగంతో వచ్చిన దారిన వెనక్కు వెళ్లి మళ్లీ ఆమె దిక్కుగా ప్రయాణం చేసి రోడ్డు క్రాసింగ్ దగ్గర ఆగిపోయింది.

మొదట అనుమానంతో ఆమె కొయ్యబొమ్మలా నిలబడిపోయింది. ఆ కారు తనకోసం ఆగడంలేదనీ, కేవలం తనకు రక్షణ ఇవ్వడానికి సాగుతోందని స్ఫురించాక కృతజ్ఞతాభావంతో ఆమె హృదయం మూగగా అంజలి ఘటించింది. తర్వాత ఆమె గబగబా తన అపార్టుమెంటుకేసి నడిచి మెట్లెక్కి వెనక్కు తిరిగి చూస్తే ఆ కారు ఇంకా అక్కడే ఆగి వుంది.

చెయ్యి పైకెత్తి గాల్లోకి ఊపాలన్న ఊహను ఆమె అదిమి పెట్టి లోపలకు వెళ్లింది.

''పాశ్చ దేశ స్వేచ్ఛాజీవితం నీది

ప్రాచ్య దేశ కట్టుబాట్లు నావి'' మెల్లగా గొణుక్కుంది.

లోపలకొచ్చాక కిటికీల కర్టెన్లు దగ్గరగా లాగబోతే షరీఫ్ కారు తన అపార్టుమెంట్ ప్రక్కగా దూసుకువెళ్లడం కనిపించింది. ఆ గన్ పట్టుకుని తిరుగుతున్నవాడు తనను ఏమైనా చేస్తే ఇతడేం చేస్తాడో?'' అన్న ప్రశ్నకు ఆమె నవ్వుకుంది. ''వాడేమీ చేయకుండానే గదా... తనకేసి రాకుండానేగదా ఈ ప్రయత్నం'' అనుకుందే తప్ప తన భర్త ఎంతటి విపత్కర పరిస్థితిలో ఇరుక్కుపోయాడో ఆమె గుర్తించలేదు. వెళ్లిపోతున్న కారుని చూస్తూ నిలబడిపోయింది.

''జీవన సాయంకాలం కలిశావు నన్ను

వేరొకరి వరమైన వలపు నాది''

బట్టలైనా మార్చుకోకుండా అలాగే అదే పాంటూ షర్టుతో పడుకుంది. హఠాత్తుగా ఆమె మనో గగనంపై మబ్బులు క్రమ్మేశాయి. రోజు కార్యక్రమం ప్రకారం పిల్లలకోసం ఏడవడంకూడా మర్చిపోయింది.

''భగవంతుడా! నాకు ఇంకొక బాధను అదనంగా ఎందుకు కలిగించాడు? అతడ్ని నిరాకరించిన కఠిన శిలా సదృశ్యమైన మనోచర్యకు నా జీవితంలో చోటేందుకు సృష్టించావు. ఇండియాలో నేనెంత సంతోషంగా వున్నాను! ఎవ్వరైనా నాకేసి ఇలా చూశారా? నన్ను గౌరవించినవాళ్లేతప్ప కావాలనుకున్నారా? ఈ దేశం నన్నెందుకు రప్పించావు? రప్పించావే పో.. మరో మగవాడు నన్ను ప్రేమించే పరిస్థితుల్ని ఎందుకు కలిగించావు? అతనికి మాత్రం తెలియదా నా భర్త నాకెంత ప్రియమైనవాడో! నేను భారత స్త్రీననీ నా హృదయంలో రెండో వ్యక్తికి స్థానం వుండదనీ! ఎందుకు తెలియదు? తెలుసు! తెలిసీ తెలిసీ ఇలా చేయడం అతనికి తగునా? నా రిక్తహస్తాలతో అతని ప్రేమాస్పద హృదయాన్ని పూజించలేనుకదా!''

చంద్రా వచ్చేవరకు ఆమె కంటిమీద కునుకే లేదు. అతను తలుపు తెరుస్తున్న శబ్దానికి లేచి సుడిగాలిలా వెళ్లి అతడ్ని అల్లుకుపోయింది. వెచ్చని కన్నీరు అతని చేతిని పవిత్రం చేసినప్పుడు అతడు కంగారుగా చూశాడు.

''ఇప్పుడేమయింది?'' అన్నాడు లాలనగా.

ఏమయిందో ఆమె చెప్పింది.

అతను మౌనం వహించాడు.

చాలా సేపటి తర్వాత ఆలోచ్నలను విదుల్చుకుని మౌనాన్ని ఛేదిస్తూ మెల్లగా అన్నాడు ''మనం మరో మార్గం చూసుకుని వేరే చోటకి వెల్దాం. అంతకన్నా మనం ఇంకేం చేయలేం''

స్వాతి సరేనన్నట్లు తల ఊపి ''రేపు రాత్రి... అదే ఇవ్వాళ రాత్రి నేనొక్కదాన్నే ముందుగా రాను. మీతోనే వస్తాను'' అంది.

''అలాగే''

తన భారాన్ని అతనిమీదకు బదిలీ చేశాక ఆమె నిశ్చింతగా నిద్రపోయింది. కంటిమీద రెప్పవాలనిది చంద్రాకే.

మరోవారంరోజులు గడిచాయి. గన్‌మాన్ ఆచూకీగానీ, ఇతర అవాంతర సంఘటనలుగానీ లేకుండానే పోలీస్ సిబ్బంది కొంచెం రిలాక్స్ అయింది.

పదో రోజున -

వాలెస్ వచ్చి వెళ్లిపోయాడు హడావుడిగా. హెడ్ క్వార్టర్స్ దగ్గర ఏదో ఫైటింగ్ నడుస్తోందని వైర్‌లెస్ కాల్ వస్తే చుట్టుప్రక్కల వున్న డిప్యూటీలు అందరూ అక్కడకు చేరారు. అక్కడ ఒక వ్యక్తి గన్ పట్టుకుని ఆరుగురి చేత వాళ్లలో వాళ్లకు తగవుపెట్టి వాళ్లనే తేల్చుకోమని ముష్టియుద్ధం చేపిస్తున్నాడు. అతడ్ని సరాసరి వెళ్లి అరెస్టు చేయలేని పరిస్థితి. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లు ఆ పిచ్చాడి చేతిలో పదహారుమంది పోలీసులూ తెల్లమొఖాలు వేయాల్సివస్తుంది. అందుకని వ్యూహం పన్ని తలొకచోటా దాక్కుని అవకాశంకోసం ఎదురుచూస్తున్నారు.

ఎస్‌టీ పబ్‌లో -

గడియారం పన్నెండున్నర గంటల సమయం అని చెబుతోంది. ఆదివారం కావడంచేత పెద్దగా సందడి లేదు. అయినా రూల్సు ప్రకారం మూడు గంటలవరకూ తెరచే వుంచాలి. స్వాతికి కళ్లు ఎరుపెక్కాయి. ఆవులింతలొస్తున్నాయి. అయినా మొండిగా కూర్చునే వుంది.

అమావాస్య కావడంచేత చీకటి నల్లగా చీరెలా వ్యాపించింది. వీధి దీపాల వెలుగులో రోడ్డుమీద వెళ్లిపోయే కార్లు కనబడుతున్నాయి.

''ఒక్కడూ రాడేం'' అంది స్వాతి విసుగ్గా ఉన్నట్లుంది.

# కనబడుటలేదు

''వారం రోజులనుండి మా అబ్బాయి కన్పించడంలేదండి!''

''అరెరె వారం రోజులు ఎందుకు ఊరుకున్నావయ్యా. వెళ్లి తొందరగా కళ్లడాక్టరుకు చూపించుకో''

-సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)



చంద్ర నవ్వాడు. ''నీకూ బిజినెస్ పిచ్చి ఎక్కిందీ'' అని.

ఒక అర్ధగంట గడిచినా మనిషన్న రూపం అటుకేసి రాకపోయేసరికి చంద్రకు విడ్డూరంగా అనిపించింది. అలా ఇంతవరకు జరుగలేదు. మంచు కురుస్తుంటే వేరు. ఇది వేసవికాలం. అందునా ఆదివారం, సోమవారం పనికి వెళ్లాల్సిన పనిలేనివాళ్లు, లేదా సెకండ్ షిఫ్టో, థర్డు షిఫ్టో పనిచేసేవాళ్లు కొందరైనా హడావుడి చేస్తారు. ఇంత నీరవంగా గడవడానికి వీల్లేదు.

ఇందులో ఏదో కారణం వుంది.

అదేమిటి? అతని ప్రశ్నకు జవాబు తట్టగానే అతని వదనం నల్లగా మాడిపోయింది. ఒకే ఒక్క క్షణం భయంతో అతని ఒళ్లు జలదరించిపోయింది.

బయట నిలబడ్డ వ్యక్తులవల్ల కష్టమర్లురావడంలేదని అర్థం చేసుకోవడానికి అతనికి అట్టే సమయం పట్టలేదు. ఆ వ్యక్తులు ఎవరై వుండవచ్చునో చప్పున తోచింది, వాళ్లు ఎక్కడెక్కడ నిలబడి ఉంటారోకూడా లెక్కవేసుకున్నాడు.

కొన్ని అనుమానాస్పదమైన ముఖాల్ని చూడగానే అమెరికన్లు 'మనకెందుకులే రిస్క్' అని అటుకేసి కూడా వెళ్లరు.

ఇప్పుడూ అంతే జరిగిందని అర్థంకావడానికి చంద్రకు ఎంతోసేపు పట్టలేదు. పరిస్థితిని బేరీజు వేసుకున్నాక అతడు ధైర్యాన్ని కూడగట్టుకున్నాడు.

''నువ్వు లోపలకు వెళ్లు'' అన్నాడు భార్యతో.

స్వాతి సందేహంగా చూచింది.

''ఊ! త్వరగా''

ఆమె వెళ్లిందో లేదో చూడకుండానే టెలిఫోన్ అందుకుని చురుగ్గా ఎమర్జెన్సీకి డయల్ చేశాడు. ఎస్‌టి పబ్ అంటుండగా అతనికేదో అనుమానం కలిగి డోర్‌కేసి చూశాడు.

అప్రయత్నంగా అతని చేతిలోనుండి రిసీవర్ జారిపోయింది. డోర్ నిండుగా పూర్వం అల్లరిచేసి జైలుకు వెళ్లి తిరిగొచ్చిన జాన్ నిలబడి వున్నాడు.

చంద్ర భార్యకోసం చుట్టూ చూశాడు. ఆమె కనబడలేదు. బహుశా వెనుక గదిలోకో, బాత్రూంలోకో జారుకుని వుంటుంది. అదొక అదృష్టం. కనీసం పిల్లలకు ఆమె అయినా దక్కుతుంది.

''చందరా'' అంటూ వచ్చాడు జాన్. అతని వెనుకే బిలబిలమంటూ మరో ముగ్గురు.

నిశ్చేష్టుడై, నిస్సహాయంగా నిలబడిపోయిన క్షణాలు అవి. అతని మనస్సు, మేధస్సు మొద్దుబారిపోయాయి.

భయం, బాధ, ఆక్రోశం, ఆవేదనతో వాళ్ల చేతుల్లోని గన్నుకేసి చూశాడు.

చంద్రామీద గన్ గురిపెట్టి పాత సంఘటనల్ని గుర్తుచేస్తూ ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ వస్తున్నాడు జాన్. మిగిలిన ముగ్గురూ వలయంలా తయారయ్యారు. లోపలకు ఎవరొచ్చినా వారి చేతుల్లో ఖతంకాక తప్పని పరిస్థితి.

''ఏడిరా నీ వాలెన్? ఎక్కడున్నాడు? రమ్మనమను. వచ్చి నిన్ను రక్షించమను. చూస్తాను. ఆరోజు నా పెడరెక్కలు విరిచి, కఫ్స్ వేసి ఈ నీ పబ్‌లోనుండి రోడ్డుమీదున్న అతని కారులోకి ఈడ్చుకుపోయాడు ఏడి? ఆ మొనగాడు! రమ్మనమను చూస్తాను''

''వచ్చాను జాన్! నీ వెనుకే... నీకు యముడ్నై సదా వుంటాను'' మెత్తగా కత్తిలా దూసుకుపోయిన మాటలు వచ్చిన దిక్కు చంద్ర, జాన్ ఇద్దరూ చూశారు.

వాలెన్ నిలబడి వున్నాడు. నిండుగా నవ్వుతూ.

''ఈ చిరునవ్వునా నేనిన్నాళ్లూ చీదరించుకుంది'' అనుకున్న చంద్ర కళ్లు కిందకు వాలిపోయాయి.

జాన్ విస్మయంగా చూచినా వెంటనే తేరుకుని వికృతంగా నవ్వాడు.

అనుక్షణం అగ్నిపరీక్షను ఎదుర్కొంటూ, క్షణక్షణం ప్రాణరక్షణ చేసుకుంటూ అమెరికన్ జీవరక్షణ చేస్తూ చట్టాన్ని కాపాడుతూ ఉన్న అమెరికా పోలీసు వ్యవస్థ ఉన్నంత పటిష్టంగా ప్రపంచంలో ఇంకే వ్యవస్థా వుండివుండదు.

కరడుగట్టిన క్రిమినల్ జాన్. పైగా స్వపరివారంతో పరివేష్టితుడై వున్నాడు. పోలీసు అధికారి వాలెన్. అయినా ఒంటరిగా ఉన్నాడు. ఒక్క గన్‌తో నాలుగు గన్నుల్ని ఎదుర్కోవాలి. ప్రతి ఏటా అమెరికా ప్రభుత్వం ఒక్కొక్క పోలీసు అధికారిమీద కొన్ని వందల వేల డాలర్లు ఖర్చుపెడుతుంది. త్వరితంగా పనిచేసే సోఫిస్టికేటెడ్ పరికరాలన్నీ అతని హస్తగతం అయి వుంటాయి. అతడు పిలిస్తే వందమంది సిబ్బంది వచ్చి వాలతారు. అయితే ఈ లోగా ఈ నల్ల చేతుల్లో ఆ తెల్ల రక్తం గడ్డకట్టిపోతుంది.

ఈ విషయాలను అంచనా వేయలేనంత మూర్ఖుడు కాడు వాలెన్. పదేళ్ల సర్వీసులో ఎన్నో ప్రశంసా పత్రాలను అందుకొని, అతి తక్కువ వ్యవధిలో ప్రమోషన్ అందుకోబోతున్న అధికారి.

ఈ విషయం అర్థమైన చంద్రా ముఖాన నెత్తురు చుక్క లేదు. అతడు తనకోసం ప్రాణత్యాగానికి సిద్ధపడుతున్నాడు. అది విధినిర్వహణా?

కాదు.

వాలెన్ చూపులు నిలిచిన దిశ చంద్ర కళ్ళు ప్రయాణించాయి.


అక్కడ స్వాతి రాతివిగ్రహంలా నిలబడి వుంది.

ఆ కళ్లెందుకు భీతికి ఆలయమై వున్నాయో ఆ ఇద్దరికీ తెలుసు. ఆ ఇద్దరిలో ఆమె ప్రేమించేది ఒకే ఒక వ్యక్తినని గూడా తెలుసు. ఆ ప్రియమైన వ్యక్తి తనకళ్లనుందే కన్నుమూస్తే ఆ సుకుమార హృదయం వెయ్యి వ్రక్కలైపోతుందని వాలెన్‌కు బాగా తెలుసు. అందుకే ఈ యుద్ధానికి సిద్ధం అయ్యాడు.

జాన్ మరింత విలాసంగా నవ్వుతూ గన్ చంద్రా మీదకు గురిపెట్టినప్పుడే, మిగిలిన మూడు గన్నులూ వాలెన్‌మీద గురిపెట్టబడ్డాయి. అయినా అతడు నిర్లక్ష్యంగా పిస్టల్ తీసి జాన్‌మీద పేల్చాడు.

''మాం'' అంటూ అతడు గుండెమీద చెయ్యి పెట్టుకుని నేలకొరుగుతూ వుండగా మూడు దిక్కులనుండి మూడు బుల్లెట్లు ఒకటి వాలెన్ వీపులోకి, ఒకటి అతడి కుడి చేతిలోకి, ఇంకొకటి

# సంజయ్‌దత్ బయట?



బొంబాయి బాంబు పేలుళ్ల కేసులో సంబంధం వుందని టాడా చట్టం క్రింద అరెస్టు కాబడిన సుప్రసిద్ధ హిందీ సినీ నటుడు సంజయ్‌దత్ గురించి, అతని తండ్రి ఎం.పి. సునీల్‌దత్ ఓ ఇంటర్వ్యూలో ''మావాడిలో మనోధైర్యం వుంది. ఎప్పటికైనా నిర్దోషినని బయటపడతాడు. మరలా హీరోగా బిజీ అవుతాడు. వాడి దురదృష్టం, చెడుకాలంవల్ల ఇలాంటివిపత్తు వచ్చింది. ఎం.పి అయివుండికూడా ఎలాంటి రికమండేషన్ జోలికి పోకుండా న్యాయంకోసం పోరాడుతున్నాను'' అన్నారు.

- సుబ్బారావు

ఎడమ కాల్లోకి దూసకువెళ్లాయి''

''వెధవలకు పేల్చడంకూడారాదు'' అనుకున్నాడు.

చంద్రా నిశ్చేష్టుడై క్రింద పడ్తున్న వాలెన్‌ని నిస్సహాయంగా చూశాడు. చేతనావస్థలోకి మారిన స్వాతి గబగబా ముందుకు వచ్చి వాలెన్ చెంత నిలబడింది.

''నువ్వెళ్లిపో'' అన్నాడు వారిస్తూ. సరిగ్గా అప్పుడు బిలబిలా ఇరవై మంది పోలీసులు వచ్చారు దండయాత్ర చేసినట్లు. క్షణంలో పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ముందుగా వాలెన్‌ని హాస్పిటల్‌కి తీసుకుపోయే ప్రయత్నం చేశారు.

''ఒక్క నిమిషం అన్నాడు వాలెన్. తన కాళ్ల దిక్కుగా శిల్పంలా నిలబడి వున్న స్వాతిని రమ్మనమని సైగచేశాడు.

ఆమె బేలగా చూసింది.

''కదులు త్వరగా... అతనికి చాలా రక్తం పోతోంది'' అన్నాడు.

చంద్ర తానుకూడా సమీపిస్తూ. ఇద్దరూ అతని ఎదురుగా ఆది దంపతుల్లా నిలబడి వుంటే అంత బాధలోనూ హాయితోకూడిన చిర్నవ్వు అతని అధరాలమీద మెరిసింది.

''నీనుండి నేనేమీ ఆశించడంలేదు. గుప్పెడు ప్రేమను తప్ప. తప్పా?'' అన్నాడు.

స్వాతి శిరస్సు వాలిపోయింది.

వాలెన్ చంద్రాకేసి తిరిగాడు ''చాంద్... నువ్వీ పబ్‌ని వదిలేసి వెళ్లిపోవాలనుకుంటున్నావని విన్నాను. నాకోసం నీ జీవనమార్గాన్ని మార్చుకోకు. నాకు తెలుసు నీ భార్య విలువైనదని... నేను ఆశించకూడదని... నేను బ్రతికి బాగుపడి ఈ ఉద్యోగాన్ని కొనసాగించినా ఇక్కడకు రాను. నీకు ఇబ్బంది కలిగించను. నన్ను నమ్ము''

చంద్ర కళ్లు నీళ్లతో నిండాయి. వెళ్లిపోతున్న అతడు చంద్ర దృష్టికి మసగ్గా కన్పించాడు. స్వాతి కళ్లు నీళ్లతో వర్షించసాగాయి.

తనకు భర్తని దానం చేసిన అతని మహోత్కృష్ట వ్యక్తిత్వానికి కానుకగా ఇవ్వను ఆమెవద్ద ఏమీ లేదు ఒక్క నిట్టూర్పు తప్ప.

''అలసటగానువ్వెళ్లిపోయావు
నిట్టూర్పునే నీకివ్వగలిగాను
నా జ్ఞాపకం నీ హృదయంలో ఏం మిగుల్చుతుందోగానీ
నీ స్మృతి నా ప్రశాంత మనోవనిలో అశాంతినే రగిల్చింది''

